మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 17 ఏప్రిల్ 2025 పేజీలు 8


## విద్యా దానం మహాదానం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** విద్యా దానం మహాదానం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని సుభాష్‌నగర్‌లో ఆకాష్ మెడికల్, ఐఐటీ జేఈఈ కోచింగ్ సెంటర్‌ను ఎంపి డికె అరుణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో పేరెన్నిక గల ఆకాష్ మెడికల్ మరియు ఐఐటీ జేఈఈ కోచింగ్ సెంటర్ ను మహబూబ్ నగర్ విద్యార్థులకు అందుబాటులోకి నిర్వాహకులు తేవడం చాలా సంతోషదాయకం అని ఆయన చెప్పారు. ఈ యొక్క ఆకాష్ కోచింగ్ సెంటర్ నుంచి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు సీట్లు సాధించి మహబూబ్ నగర్ కీర్తి ప్రతిష్టలు పెంచాలని

మిగతా 2లో

## 54వ రోజు కొనసాగుతున్న ఎస్ఎల్‌బిసి సహాయక చర్యలు

- ఇంకా లభించని 6 మంది కార్మికుల జాడ
- 50 మీటర్ల మేర మట్టి తవ్వకాలు,
- బండ రాళ్లను తొలగించే ప్రక్రియ వేగవంతం
- ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఎస్ఎల్‌బిసి, టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలపై సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్‌డిఆర్ఎఫ్, దక్షిణ మధ్య రైల్వే, జేపి కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, హైడ్రా, అధికారులు, సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో సహాయక చర్యలను చేపడుతున్నట్లు ,సహాయక చర్యలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యంత్రాల ద్వారా,టన్నెల్ నిర్మాణంలో నిష్ణాతులైన అధికారుల సూచనలు, సలహాలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని శివశంకర్ లోతేటి వివరించారు ఎస్ ఎల్ బి సి టన్నెల్ లోపల ప్రమాదం జరిగిన రోజు నుండి నిర్విరామంగా టన్నెల్ లో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు జరుగుతున్న సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయని,ఇంకా 50 మీటర్ల పొడవు,3, మీటర్ల ఎత్తు మేర సహాయక చర్యలు చేపట్టాలని తెలియజేశారు.

మిగతా 2లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

- నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** హన్వాడ మండలం నాగినోనిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రం లో సౌకర్యాలు పరిశీలించారు.ధాన్యం కొనుగోలు ప్రారంభమై నప్పటికి గన్నీ సంచులు లేక పోవడం గమనించి పౌర సరఫరాల సంస్థ నుండి వెంటనే గన్ని లకు ఇండెంట్ పెట్టి తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గన్నిలు అవసరం మేర సరఫరా చేయాలని పౌర సరఫరాల సంస్థ డి.ఎం.తో మాట్లాడి సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రం లో తేమ కొలిచే యంత్రంతో ధాన్యం తేమ శాతం పరిశీలించారు. నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం ను టాగ్ చేసిన మిల్లు కు రవాణా చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం తేమ శాతం పరిశీలించి రైతులకు వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం కు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు.ధాన్యం కొనుగోలు కేంద్రం కు తూర్పార పట్టి, ఆర పోసి,తాలు,మట్టి లేని నాణ్యత ప్రమణాల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న%శీ%దున రైతులు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం శుభ్రం చేయుటకు ప్యాడీ క్లీనర్, టార్పా లిన్‌లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్ కిష్మానాయక్, ఎం.పి.డి.ఓ యశోద,డి.పి.ఎం.చెన్నయ్య తదితరులు ఉన్నారు. ఈ.జి.ఎస్.పనులు పరిశీలించిన కలెక్టర్ గ్రామంలో మహత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కుంట పూడిక పనులు చేస్తున్న ఉపాధి కూలీలతో కలెక్టర్ మాట్లాడి పనులు పరిశీలించారు. ఉపాధి కూలీలను ఏ సమయం కు వస్తున్నారు.ఎన్ని గంటలు పని చేస్తున్నారు.కొలతలు ఎలా తీస్తున్నారు అడిగి తెలుసుకున్నారు.ఉదయం 8 నుండి 11 గంటల వరకు పని చేస్తున్నట్లు తెలిపారు. వేసవి తీవ్రత కారణంగా వడ దెబ్బ తగలకుండా పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు. పని చేసే చోట ఓ.అర్.ఎస్.పాకెట్ లు సిద్ధంగా ఉంచాలని,ఇంటికి తీసుకు వెళ్ళ వద్దని సూచించారు. ఉపాధి పనులు గరిష్ట వేతనం వచ్చేలా కొలతలు పనులు చేపట్టాలని సూచించారు.కలెక్టర్ వెంట ఎం.పి.డి. ఓ యశోద, ఏ.పి.ఎం.తదితరులు ఉన్నారు.

## విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో బుధవారం రూ. 5 కోట్ల నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, విద్యాశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తాండ్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకోవడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు, తాను చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చెయ్యాలనే లక్ష్యంతో ఐదు కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు, అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకోసం ప్రతి ఒక్కరు సంఘటితంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పెద్దపీట చేస్తున్నారని పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు, కార్యకర్తలు, నాయకులతో ప్రతిజ్ఞ





మిగతా 2లో

## రైతులు నష్టపోకుండా తేమ వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి

- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి
- స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నిబంధనల ప్రకారం వరి తేమ శాతం 14 వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలనీ ఆలస్యం చేస్తే రైతులు నష్టపోతారనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదేశించారు.బుధవారం ఉదయం నుండి స్థానిక శాసన సభ్యులు పెద్దమందడి, వనపర్తి మండలంలో 18 వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా జిల్లా కలెక్టర్ వనపర్తి మండలంలోని అంకుర్, వెంకటాపూర్, చిమన్ గుంట పల్లి, చిట్యాల కొనుగోలు కేంద్రాలను శాసన సభ్యులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇస్తుందని, అందువల్ల వచ్చిన ధాన్యం దొడ్డు రకమా లేక సన్న రకమా అనేది ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. క్యాలీపర్ మిషన్ ద్వారా ధాన్యం రకాన్ని గుర్తించే విధంగా శిక్షణ ఇవ్వాలని ఏ.పి.యం ను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు కనీస సదుపాయాలు కల్పించాలని, ఎండలు తీవ్రంగా ఉన్నందున తాగునీరు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందించాలని సూచించారు. శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి వివరిస్తూ కొనుగోలు కేంద్రానికి వచ్చిన వరి ధాన్యం తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉంటే వెంటనే కొనుగోలు చేయాలని లేకుంటే రైతుకు బాగా నష్టపోతారని సూచించారు. రైతులు సైతం తేమ శాతం, తూకం విషయంలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు ప్రారంభించాలని నిర్వాహకులను ఆదేశించారు. మార్కెట్ యార్డు చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణా రెడ్డి , తహసిల్దార్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపిపి లు కిచ్చా రెడ్డి, శంకర్ నాయక్, స్థానిక రైతులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## విద్యా దానం మహాదానం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వసంత, నాయకులు చలువగాలి రాఘవేందర్ ,శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ కుమార్, బండి మల్లేశ్, పులిజాల రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్బిసి సహాయక చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

సొరంగం లోపల ఎస్కావేటర్లు, బాబ్ క్యాట్లు,పెద్ద పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ టన్నెల్ బయటకు తరలిస్తున్నట్లు, కత్తిరించిన టిబిఎం భాగాలను లోకో ట్రైన్ ద్వారా టన్నెల్ బయటికి పంపుతున్నట్లు తెలిపారు.డి వాటరింగ్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, తెలిపారు రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు, ఎప్పటికప్పుడు టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలపై నివేదికలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వివరించారు.

## విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, డిఇఓ రమేష్ కుమార్, గాయకులు ఏపూరి సోమన్న, నాయకులు సాయి రెడ్డి, భృంగి ఆనంద్ కుమార్, కాయితి విజయ్ కుమార్ రెడ్డి, కాయితి ఆశాదీప్ రెడ్డి, చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, జయసింహారెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, ఎంఈఓ శంకర్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## రుద్రారంలో వైభవంగా శ్రీపోతురాజు విగ్రహ ప్రతిష్ఠ : పాల్గొన్న దుష్యంత్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో గ్రామదేవతల తమ్ముణిగా పేర్గాంచిన శ్రీపోతురాజు స్వామి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం వైభవంగా జరిగింది. హోమాలతో, వేదమంత్రాలతో ప్రధాన అర్చకులు విగ్రహ ప్రతిష్ఠను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి,మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపాల్ రెడ్డి,రుద్రారం మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు నీలకంఠ,చిర్ర సత్యం,ఎరుకలి రాము,శేఖర్ గౌడ్,రాజేందర్ గౌడ్,రమేష్ జి,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాలయం నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందించిన అనంత నిర్మలాదేవి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** మండలంలోని గునుముక్ల గ్రామంలోని శివాలయానికి అనంత నిర్మలాదేవి లక్ష రూపాయలు ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి భక్తుల సహకారంతో శివాలయం నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సుధీర్ కుమార్ రావు, నర్సింలు, బాలయ్య గౌడ్, కృష్ణయ్య, శాంత కుమార్ పాల్గొన్నారు.

## చిన్నారి జశ్వితని అభినందించిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** హైదరాబాదు లోని గచ్చిబౌలిలో కూచిపూడి భరతనాట్యంలో ఇటీవలే ప్రతిభ కనబరిచిన మండలం లో ఉన్న కొత్లాబాదు గ్రామానికి చెందిన చిన్నారి జశ్వితను ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అభినందించారు. అదేవిధంగా నారాయణపేట లో ఉన్న సివిఆర్ భవనంలో చిన్నారి జశ్విత ను ఎమ్మెల్యే శాలువాతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలు అందుకుని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల సత్వర పరిష్కారం

## - రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి



**వంగూరు మేజర్న్యూస్:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం తో రైతుల భూ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వద్ద కొనుగోలు కేంద్రాన్ని సభ్యులతో కలిసి ప్రారంభించిన అనంతరం పోల్కంపల్లి గ్రామంలో భూభారతి చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ధరణి పోర్టల్ తో ఎంతోమంది రైతులు భూ సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ధరణి చట్టంలోని లోపాలను రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ప్రయోజనం కలిగే విధంగా భూభారతి నూతన చట్టాన్ని తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి మొట్టమొదటగా సీఎం సొంత మండలం లో అవగాహన సదస్సును నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో రైతుల మేలు కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం చారిత్రాత్మక మార్పు అని ఆయన అభివర్ణించారు. భూభారతి పోర్టల్ లో ఆర్డిఓ తహసిల్దార్లకు పూర్తి అధికారాలు ఉంటాయన్నారు. కొత్త ఆర్ఓఆర్ చట్టంతో రైతులకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. ధరణి పోర్టల్ తో సమస్యలను ఎదుర్కొంటున్న రైతులకు త్వరలో న్యాయం జరుగుతుందన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని త్వరలో గ్రామాలలో సంబంధిత రెవెన్యూ అధికారులు సదస్సులు నిర్వహించి సమస్యలన్నీ పరిష్కారం చేస్తారని తెలిపారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కే వి ఎన్ రెడ్డి సునీల్ రాములు నాయక్ రామిరెడ్డి గోపాల్ రెడ్డి భవాని రెడ్డి జాయింట్ కలెక్టర్ అమరేందర్ ఆర్డిఓ శ్రీనివాసులు తహసిల్దార్ మురళీమోహన్ డిప్యూటీ తహసిల్దార్ వెంకటరమణ ఎంపీడీవో బ్రహ్మచారి ఎంఈఓ మురళీ మోహనాచార్య కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి సంబంధిత అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## పేదోడి ఆకలి తీరిస్తే పెద్దోడికి కడుపు మంట







**మదనాపురం మేజర్ న్యూస్:** పేదోడి ఆకలి తీర్చేందుకు బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా మదనాపురం మండలం , కొన్నూరు గ్రామంలో గత ఎనిమిది రోజుల క్రితం వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రజల దాహార్తి తీర్చడానికి రాష్ట్ర పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో కొన్నూరు గ్రామానికి చెందిన సయ్యద్ గూడూషా తన సొంత ఖర్చులతో అమలు కేంద్రాన్ని ఏర్పాటుచేసి రాష్ట్ర బీసీ పొలిటికల్ జేసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ చే ప్రారంభించారు. రోజు వృద్ధులు రైతులు 200 మంది దాకా అంబలి తాగుతున్నారు. దీనిపై పెద్దోడి కన్ను పడింది ప్రజల్లో ఆదరణ చూసి ఓర్వలేక అకస్మాత్తుగా నారాయణరెడ్డి అనే వ్యక్తి అంబలి ఖాళీ చేయించి బస్టాండ్ లో సిమెంట్ బస్తాలు దింపారు. కొందరు వ్యక్తులు ఎందుకు ఖాళీ చేయిస్తున్నావు అమలు కేంద్రం ఉంది కదా అని అంటే ఇది బస్టాండ్ నాది నా జాగా నన్ను అడగకుండా ఎవరు పెట్టమన్నారు అని అన్నారు. వాస్తవానికి ఆ యొక్క స్థలము చాపల కృష్ణారెడ్డి, చాపల పెద్ద బాల్ రెడ్డి,చాపల చిన్నారెడ్డి అను ముగ్గురు అన్నదమ్ములు 1-12-2007 న వాళ్ళ పట్టా పొలంలో సర్వేనెంబర్ 359 లో గ్రామకంఠం యందు గల గ్రంథాలయం నిర్మాణం కొరకు ఒక గుంట ప్లాటును గ్రామపంచాయతీ కార్యాలయంకు ఉచితంగా ఇచ్చారు. కానీ ఇప్పుడు నారాయణరెడ్డి ఈ భూమి నాది అని అంటున్నారు. కొన్నూరు గ్రామ ప్రజలు సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్తే నేను ఖాళీ చేయించి అంబలి కేంద్రాన్ని ప్రారంభింప చేస్తానని తెలుపడంతో ప్రజలు అక్కడి నుంచి వెళ్లిపోవడం జరిగింది. దీనిపై ఉన్నత అధికారులు చొరవ చేసుకొని న్యాయం చేయవలసిందిగా గ్రామ ప్రజలు కోరడమైనది.ఈ కార్యక్రమంలో పొలిటికల్ జేఏసీ సభ్యులు, ఫ్రెండ్స్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిసిఈ మార్కులు ఆన్లైన్లో నమోదు చేయాలి

### - చౌదర్ పల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన దేవరకద్ర యంఈఓ



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ప్రాథమిక పాఠశాలల్లో సమ్మేటివ్ బి2 పరీక్షలు ముగిసిన నేపథ్యంలో సి సి ఈ మార్కులను సత్వరమే తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ వెబ్సైట్ లో నమోదు చేయాలని దేవరకద్ర మండలం విద్యాధికారి యం.బలరాం ఉపాధ్యాయులకు సూచించారు. దేవరకద్ర మండలం చౌదర్ పల్లి ప్రాథమిక పాఠశాలను బుధవారం యంఈఓ బలరాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో యం ఈ ఓ సమీక్ష నిర్వహించి పరీక్షల నిర్వహణ పూర్తి అయిన నేపథ్యంలో తక్షణ బాధ్యతగా సిసిఈ మార్కులను ఆన్ లైన్ లో నమోదు చేసి విద్యార్థుల ప్రగతి పత్రాలను సిద్ధం చేయాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా ఈ నెల 23న పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం..పి టి యం..ను నిర్వహించాలని కోరారు. ప్రతి విద్యార్థికి ప్రగతి పత్రం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల హెచ్ యం విజయ లక్ష్మీ, ఉపాధ్యాయులు, సుధాకర్ రెడ్డి, భారతి, వీర మహేందర్ , ఎస్ ఎస్ ఈ ఉద్యోగి చంద్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### - కానిస్టేబుల్ సతీష్ సాగర్ తల్లి జయమ్మ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసి యువతకు స్ఫూర్తినిచ్చిన సిఐ కృష్ణయ్య





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన జయమ్మ పుట్టినరోజు సందర్భంగా ఒక మంచి పని చేయాలనే ఆశయంతో కానిస్టేబుల్ సతీష్ సాగర్ యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా టౌన్ సిఐ కృష్ణయ్య ఎస్సై హరిప్రసాద్ మరియు ట్రాఫిక్ ఎస్ఐ ఎస్సై సురేందర్ హాజరయ్యారు. అనంతరం సిఐ కృష్ణయ్య సార్ రక్తదానం చేసి యువకులకు ఆదర్శంగా నిలిచారు.ప్రతిరోజు ఎంతోమంది గర్భిణి స్త్రీలు, తల సేమియా, డయాలసిస్,క్యాన్సర్ రకరకాల కారణాల వల్ల బ్లడ్ దొరకక చాలా అవస్థలు పడుతున్నారు.మనిషిగా పుట్టడం గొప్పకాదు సాటి మనిషి ప్రాణాలను కాపాడటం గొప్ప అని తెలిపారు. అందుచేత ఆరోగ్యవంతమైన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ కృష్ణయ్య,ఎస్ఐ హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్,యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, చైర్మన్ సాయితేజ ,సతీష్ సాగర్ కుటుంబ సభ్యులు,ల్యాబ్ టెక్నీషియన్స్ రమేష్, కార్తీక్, లక్ష్మి, పాల్గొన్నారు.

## 13వ వార్డులో పారిశుధ్యం పనులు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో గల 13వ వార్డులో బుధవారం మున్సిపల్ సిబ్బంది పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. కాలనీలో పిచ్చి మొక్కలు వేపుగా పెరిగాయని, పారిశుధ్యం లోపించిందని, ప్రజలు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన చైర్మన్ వార్డులోని పిచ్చి మొక్కలను తీయించేందుకు జెసిబి తో సిబ్బందిని పంపి వార్డులో పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు చైర్మన్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంలో పాలపై గర్భిణీ స్త్రీలకు అవగాహన




**లింగాల,మేజర్ న్యూస్ :** పోషకాహార లోపాలపై గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ సూపర్వైజర్ గిరిజ అవగాహన కల్పించారు. పోషణ పక్షంలో భాగంగా బుధవారం లింగాల మండలం కేంద్రంలోని 8వ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణిలు, కిషోర బాలికలకు, తల్లులకు పోషక విలువలు,వాటి ప్రాధాన్యత గురించి ఆమె వివరించారు. గర్భిణీ స్త్రీలు నాణ్యమైన ఆహారంతో పాటు ఆకు కూరలు, కూరగాయలు, గుడ్లు,పాలు తరుచూ తీసుకోవడం వల్ల కడుపులో బిడ్డ ఎదుగుదలతో పాటు బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తల్లులు తమ పిల్లలకు అమ్మాయిలైతే 18,అబ్బాయిలైతె 21 సంవత్సరాలు నిండనివారికి వివాహం చేయకూడదన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మౌనిక, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలి: బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సునీల్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 27 తారీకు జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సభకు ధన్వాడ మండలం నుంచి పెద్ద మొత్తాన బి ఆర్ఎస్ కార్యకర్తలు,ప్రజలు తరలి రావాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎం వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.బహిరంగ సభకు సంబంధించినటువంటి వాల్ పోస్టర్లు కిష్టాపూర్ గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు సునీల్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ గండిరాజు సీనియర్ నాయకులు పి శ్రీనివాసులు గ్రామ పార్టీ అధ్యక్షులు రేషం బాలయ్య మాజీ ఎంపిటిసి జోగు కడపయ్య, టిఆర్ఎస్ నాయకులు బి కృష్ణయ్య ఎస్ వెంకటయ్య సాకలి బాలయ్య వై రాజేందర్ రెడ్డి ఏ పోషన్న . సుదర్శన్ రెడ్డి.జోగు కడపన్న కథలయ్య జి ఆంజనేయులు సాకలి కృష్ణయ్య బి ఆంజనేయులు . డి రాజేష్.హనుమాన్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## "చలో వరంగల్" గోడ పత్రిక విడుదల



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో రజతోత్సవ సభ జరగనున్న నేపథ్యంలో'చలో వరంగల్'గోడ పత్రికను బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాడెమోని నరసింహులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్,తాహేర్,మాజీ సర్పంచ్ సత్తయ్య, రుద్రారం రవి,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సంగంబండ షట్టర్ల నిర్వహణలో ప్రభుత్వం ఘోర వైఫల్యం

### - నీటి లీకేజీ తోనే 30వేల ఎకరాల్లో ఎండిన వరి పంటలు - లష్కర్లు లేక అస్తవ్యస్తంగా నిర్వహణ

### - మాజీ ఎంపిటిసి జి.బలరాంరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకంలో భాగంగా మండల పరిధిలోని సంగంబండ వద్ద నిర్మించిన చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద ప్రాజెక్టు షట్టర్ల నిర్వహణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, దీంతో ప్రాజెక్టులోని సాగు నీరంతా లీకేజీల రూపంలో వృధాగా వెళ్లి దాదాపు 30వేల ఎకరాల్లో వరి పంట పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని మాజీ ఎంపిటిసి జి. బలరాం రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టుకు అమర్చిన మొత్తం 10 షట్టర్లలో ఐదు షట్టర్లు బ్రేక్ డౌన్ అయ్యాయని ఆయన అన్నారు. మిగతా 5 షట్టర్లల్లో మూడు షట్టర్లలో నుంచి నీరంతా లీకేజీ రూపంలో దిగువకు వృధాగా పోతుందని ఆయన అన్నారు. ప్రాజెక్టు వద్ద నీటిని విడుదల చేసేందుకు లష్కర్లను సైతం నియమించకపోవడంతో నిర్వహణ ఘోరంగా మారిందన్నారు. దీంతో ఈ ప్రాజెక్టునే నమ్ముకొని పంటలను సాగుచేసిన మక్తల్, మాగనూరు, నర్వ, కృష్ణ మండలాల్లోని రైతులు సాగు నీరందక అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ నాలుగు మండలాల్లోని దాదాపు 30 వేల ఎకరాల్లో సాగునీరు అందక రైతులు సాగుచేసిన వరి పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు. దీంతో రైతులకు రూ.లక్షల్లో నష్టం వాటిల్లిందన్నారు. ఈ దుస్థితికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని తక్షణమే సంగంబండ షట్టర్ల ను మరమ్మతు చేసి రాబోయే వర్షాకాలం సీజన్లోనైనా నీరు వృధాగా పోకుండా అరికట్టి రైతులను కాపాడాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రాజెక్టు వద్ద ఆందోళన చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రతికేసులో పారదర్శకంగా విచారణ చేపట్టాలి : జిల్లా ఎస్.పీ డి. జానకి





**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** ప్రతి కేసులో పారదర్శకత తోపాటు నిందితులకు శిక్షల శాతాన్ని పెంచేందుకు పకడ్బందీ విచారణ చేపట్టాలనీ మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పీ జానకి తెలిపారు. జిల్లాలో నమోదవుతున్న ప్రతి నేరానికి సంబంధించి పారదర్శకంగా సమగ్రంగా విచారణ చేపట్టి నిందితు లకు శిక్షల శాతాన్ని పెంచే దిశగా కృషి చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ హాల్లో, సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కేసును ప్రాధాన్యతతో సమగ్రంగా విచారించాలన్నారు. పోలీస్ స్టేషన్ వారీగా గ్రేవ్ నాన్-గ్రేవ్ %ఖ×% కేసుల వివరాలను సమీక్షించి %ఖ×% కేసులు ఎందుకు విచారణ దశలోనే నిలిచిపోయాయో తెలుసుకుని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసులు పోక్సో కేసులను పరిశీలిస్తూ ఈ కేసులలో నిందితులకు గరిష్ట శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టులో ట్రయల్ నడిచే సమయంలో సాక్షులను పకడ్బందీగా బ్రీఫ్ చేయాలని బాధితులకు కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ నిందితులకు శిక్షల శాతం పెంచేలా వ్యవహరించాలని పేర్కొన్నారు. మహిళలపై జరిగే నేరాలు ముఖ్యంగా పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దొంగతనాల కేసులను చేదించడంలో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని, నిందితులను లోతుగా విచారించాలన్నారు. ఎఫ్.ఎస్.ఎల్ నివేదికలు, అరెస్టులు వంటి అంశాలు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచే విధంగా ముందడుగు వేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్.పీ రాములు, ఏ.ఆర్ అదనపు ఎస్.పీ సురేష్ కుమార్, డీ.ఎస్.పీ వెంకటేశ్వర్లు, డిసి ఆర్ బి డీ.ఎస్.పీ రమణ రెడ్డి, ఎస్.బి ఇన్స్పెక్టర్ వెంకటేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమం పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు అధికారులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కళ్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలందరూ కూడా ఇది వరం లాంటిది త్వరలోనే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పూర్తి ఆరోగ్యంతో అచ్చంపేట కు రావడం జరుగుతుందని, యధావిధిగా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి వాటిలో పాల్గొంటూ నిరంతరం అచ్చంపేట ప్రజల అభివృద్ధికై పాటుపడడం జరుగుతుందని లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ , తాసిల్దార్ అన్ని మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు,, నాయకులు, కార్యకర్తలు అభిమానులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం: పరమేశ్వర ఆచారి



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి ఆధ్వర్యంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పరమేశ్వర ఆచారి మాట్లాడుతూ వనపర్తి వ్యవసాయ మార్కెట్లో రైతులు వడ్లు తీసుకువచ్చి వారం రోజులు అవుతున్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అకాల వర్షాలతో ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతున్నది వారం రోజుల క్రితం తీసుకొచ్చిన వడ్లు తేమశాతం వచ్చిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక అకాల వర్షానికి చాలా వడ్లు నాని కొన్ని వడ్లు కొట్టుకపోవడం జరిగినది రాత్రికి రాత్రి దోజర్లను పిలిపించుకొని వడ్లు కొట్టు కపోకుండా ఎన్నో అవస్థలు పడవలసి వచ్చినది అధికారులు సమయానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఉంటే ఈ దుస్థితి ఉండేది కాదని రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్కెట్కు వచ్చే వడ్ల కుప్పలపై కప్పుకోవడానికి రైతుల దగ్గర ఆధార్ కార్డు తీసుకుని కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన వారు కవర్లు ఇవ్వాలని కొనుగోలు చేసిన వడ్లను ఎరోజుకు ఆరోజు మిల్లుకు పంపించాలని అదేవిధంగా వ్యవసాయ మార్కెట్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేనందున వర్షం వస్తే నీరు ఒక సైడు సిసి పైకి వచ్చి రైతులకు నష్టం కలిగించే విధంగా ఉన్నందున అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉండే విధంగా చూడాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో రైతులు నరసింహ చిన్నయ్య భీమన్న పురుషోత్తం వెంకటరామిరెడ్డి వెంకటేష్ నాయక్ పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టు భూభారతిని ప్రారంభించబోతున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి



**మద్దూర్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టాన్ని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ప్రారంభోత్సవానికి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూళ్ళ నర్సింహ ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టికార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు.

## వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నీలహళ్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏఈఓ వెంకటరమణ పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ రెడ్డి మహిళా సంఘము సభ్యురాలు జయమ్మ భర్త హన్మంతు,సరోజ భర్త బోయ ఈరన్న, ప్రారంభించారు. రైతులు పండించే వడ్లు మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఏఈఓ ఆరా తీశారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలి. రైతులందరికీ ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగ పడాలని కొనుగోలు కేంద్రం అధికారులను ఆదేశించారు.రైతులకు నష్టం వచ్చేలా కాకుండా, లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతుల ను సమన్వయం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో వీరారెడ్డి,బోయ హన్మంతు, మాజీ ఎంపీటీసీ బోయ ఈరన్న, దుబ్బన్న, శశిధర్, విజయ్ గౌడ్, సవరప్ప, బాపని, నర్సింహులు, జగన్, చాకలివిజేంద్ర, ఆంజనేయులు, కృష్ణమూర్తి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 1,2,11వ వార్డులలో నెలకొన్న మంచినీటి సమస్య నివారణకు బుధవారం చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ఆధ్వర్యంలో కావేరియంపేటలోని మంచినీటి బావిలో మరమ్మతుకు గురైన 30 హెచ్ పి మోటార్ ను రిపేర్ చేయించి మళ్ళీ బిగించారు. మోటర్ను బిగించి నీటిని ట్యాంకుకు మళ్లించడం వల్ల 1,2,11 వార్డులలో మంచినీటి సరఫరాకు అంతరాయం ఉండదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ పాలాది సారిక, కమిషనర్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ ఏఇ . గాయత్రి, కౌన్సిలర్ బుక్కా మహేష్, స్థానిక నాయకులు కోనేటి నరసింహులు, రా%శీ%మ్మోహన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేదాంత స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని పిహెచ్ పీ ఫిర్యాదు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని వేదాంత పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయంలో బుధవారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ జయంతి రోజు పాఠశాల నిర్వహణ చేయడంతో పాటు అంబేద్కర్ ను అగౌరవ పరిచిన పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ సెలవు దినం ఉన్నప్పటికీ పాఠశాల తరగతులు నిర్వహించిన వేదాంత స్కూల్ పై ఏ విధమైన చర్యలు తీసుకున్నారో తమకు తెలుపాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంబాబు, కన్న శివకుమార్, కడుదాస్ ప్రవీణ్, రామకృష్ణ, సునీత, మహేశ్వరి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి వసతుల పరిశీలన : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ పట్టణంలోని మిషన్ కాంపౌండ్ కాలనీ, బీసీ కాలనీ,లో త్రాగు నీటి వసతులను, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, బుధవారం పరిశీలించారు. నీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఉన్నాయా లేదా ప్రజలు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అని నేరుగా ప్రజలతో మాట్లాడి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కాలనీ ప్రజలతో తో కలిసి అందుబాటులో ఉన్న నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించారు. నీటి ట్యాంకులు, పైపులైన్లు మరియు ఇతర నీటి సరఫరా సంబంధిత మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పట్టణ ప్రాంత ప్రజల యొక్క త్రాగునీటి అవసరాలను గురించి అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరాను మెరుగుపరచడానికి మరియు ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీరు అందించడానికి తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని తెలియజేశారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని పైప్ లైన్ లీకేజీ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ కమిషనర్ నరేష్ బాబు, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేసిన ఆదిత్య సాగర్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామంలో గల ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను అందజేసిన పూర్వ విద్యార్థి ఆదిత్య సాగర్ కడుకుంట్ల లో విద్యనభ్యసించి ప్రస్తుతం ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్ పట్టణంలో ఆడిటర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి జి. ఆదిత్య సాగర్ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కడుకుంట్ల లో హాకీ క్రీడను ప్రారంభించిన ఆదిత్య సాగర్ తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రీడాకారుడిగా హాకీ క్రీడలో రాణించడానికి మొదటి ప్రస్థానం అయినటువంటి కడుకుంట్ల ఉన్నత పాఠశాలకు తన వంతు సహకారముగా ఈ క్రీడా దుస్తులను అందజేస్తున్నట్లు ఆయన సందేశం పంపారు. బుధవారం నాడు పాఠశాలలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో ఆదిత్య సాగర్ మాతృమూర్తి భాగ్యలక్ష్మి మరియు వారి బాబాయ్ విష్ణు మామ హరి ఆదిత్య సాగర్ తరఫున హాజరై క్రీడా దుస్తులను విద్యార్థులకు అందించడం జరిగింది. పూర్వ విద్యార్థి అయినా ఆదిత్య సాగర్ తను రాణించిన హాకీ క్రీడలో ప్రస్తుత పాఠశాల విద్యార్థులు రాణించాలని క్రీడా దుస్తులు అందించడం అభినందనీయమని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బాలరాజు తెలిపారు. తన శిష్యుడు ఆదిత్య సాగర్ జాతీయస్థాయి ఏజీ ఆడిటర్ జనరల్ టీం లో రాణిస్తూ ఆడిటర్ గా ఉద్యోగం నిర్వహించడం చాలా సంతోషకరమని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు %ూ%.నిరంజన్ గౌడ్ తెలిపారు అనంతరం పాఠశాల తరఫున ఆదిత్య సాగర్ మాతృమూర్తి భాగ్యలక్ష్మి కి పాఠశాల తరఫున ఉపాధ్యాయ బృందం వారి చేత శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడుకుంట్ల నవభారత్ యూత్ ప్రెసిడెంట్ సురేష్ యాదవ్, ఫుట్బాల్ కోచ్ నాగరాజ్ గ్రామ యువకులు, రాజు, వెంకటేష్, వంశీ,మల్లేష్ పాఠశాల, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాన తపాలా కార్యాలయం వద్ద నిరసన : జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్ష పూరితంగా ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత అధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సరిత మాట్లాడుతూ. దేశంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతున్న కారణంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏఐసిసి అగ్ర నేతలపై కక్ష పూరితంగా చార్జ్ షీట్ లో చేర్చడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతల పేర్లను వెంటనే తొలగించాలని లేనిపక్షంలో ఆందోళన చెప్పడుతామని కేంద్ర బిజెపి ప్రభుత్వాని హెచ్చరించారు. బిజెపి నరేంద్ర మోడీ రాజకీయ కక్ష సాధింపు ధోరణి మనుకోవాలని లేనిపక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,డి.ఆర్.శ్రీధర్,భాస్కర్ యాదవ్,టిఎన్ఆర్ జగదీష్,పాతపాలెం ఆనంద్ గౌడ్, రంజిత్ కుమార్, జయకృష్ణ,ఆరగిద్ద బాలకృష్ణ నాయుడు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, జిల్లా జనరల్ సెక్రటరీ యేసు,కృష్ణమూర్తి, దడవాయి నర్సింహులు, దౌలన్న,కౌసర్ బేగ్, కుమ్మరి నారాయణ, దినేష్, బి.ఆర్.ఇమ్మనేయిల్, రాము,కపత్రాల వెంకట్రాములు,ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి శుక్లాల పరీక్షా శిబిరం

**- 142మందికి కంటి పరీక్షలు,38 మందికి కంటి ఆపరేషన్లు**

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కె.వి.స్వరాజ్యలక్ష్మి**



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లావైద్య మరియు ఆరోగ్య శాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ సంయుక్తంగా బుధవారం ఉచిత కంటి శుక్లాల పరీక్షా శిబిరాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి.స్వరాజ్య లక్ష్మి ప్రారంభించారు. ఈ శిబిరము నాగర్ కర్నూల్ జిల్లా పాత కలెక్టరేట్లోని కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయస్సు రీత్యా కంటి శుక్లాలు ఏర్పడతాయని, ముఖ్యంగా వృద్ధులలో కంటిలో శుక్లాలు ఏర్పడడం వల్ల తాత్కాలిక అందత్వం కలుగుతుందని ఇది కేవలం కంటికి శస్త్ర చికిత్స నిర్వహించి ఐ.ఓ.ఎల్.ను అమర్చడం ద్వారా చాలా సులభంగా సరి చేయవచ్చని తెలియజేశారు. క్షేత్రస్థాయిలోని సిబ్బంది కంటిలో శుక్లాలుగల అనుమానితులందరినీ జిల్లాలో డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసే కంటి పరీక్ష శిబిరానికి తరలించాలని మహిళ,పురుష ఆరోగ్య కార్యకర్తలకు,ఆశా కార్యకర్తలకు తెలిపారు. ఈ శిబిరంలో 142మందిని పరీక్షించి అర్హులైన 38 మందికి ప్రాథమికంగా రక్త పోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించి మహ మహబూబ్ నగర్ లోని ఎనుగొండ లోగల లయన్స్ రాంరెడ్డి హాస్పిటల్ కు ప్రత్యేక అంబులెన్స్ ద్వారా పంపించారు.ఈ కార్యక్రమంలో నేత్రాదికారి కొట్ర బాలాజీ,డిపిఓ రేనయ్య,అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాసులు,బాదం రాజేష్,హెల్త్ ఎడ్యుకేటర్ నర్సింహా,డిపిఎంఓ సుకుమార్ రెడ్డి,ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపల్లి లో ఘనంగా ఎల్లమ్మ దేవి బండారు ఉత్సవం..



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలంలోని అమ్మ పల్లి గ్రామంలో బుధవారం రోజు ఎల్లమ్మ దేవి బండారు ఉత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు , ఈ సందర్భంగా మాధసి కురువ మదరి కురువ కులస్తులు యల్లమ్మ దేవి జములమ్మ దేవి గ్రామ దేవతలకు అమ్మవారి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. బండారు కార్యక్రమం పండుగ వాతావరణం లో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కురువ బుడ్డప్ప ,యర్రప్ప, కుస్సీ రాజు, పూజారి శివకుమార్ ,నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని గొర్లఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన జయలక్ష్మి భర్త లక్ష్మిరెడ్డికు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయం నిధి క్రింద 42,000 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ తిమ్మప్ప, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబెర్ ఇమామ్ సాబ్, అహ్మద్, నారాయణ, నర్సింహులు, సిద్దప్ప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి ఎంఈఓ రవీంద్రబాబు



**దరూర్ మేజర్ న్యూస్ :** వివిధ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అల్వాల్ పాడ్, కొత్తపాలెం తాండ గ్రామ పాఠశాలను సందర్శించి ఎస్ఏ 2 పరీక్షలను పరిశీలించడం జరిగింది. పరీక్షలు ముగిసిన తర్వాత మార్కులను ఆన్లైన్లో ఎంటర్ చేసి విద్యార్థుల ప్రగతి పత్రాలను 23 నాడు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థులకు అందజేయాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం చేయాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. కొత్తపాలెం తాండ ప్రాథమిక పాఠశాలను కూడా సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించడం జరిగింది. వచ్చే సంవత్సరానికి బడికి వచ్చే విద్యార్థుల సంఖ్య పెంచాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది.

## చందాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోయిల్‌కొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న చందాపూర్ గ్రామపంచాయతీలోని అయ్యవారిపల్లిలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో వరి ధాన్యం పండించిన రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (మాజీ ఉపసర్పంచ్) మోహన్ రెడ్డి, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు సంధ్య, కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి, కృష్ణా, చిన్న బీములు, అంజిలప్ప, గోపాల్ రెడ్డి, తుకారం నాయక్ పాల్గొన్నారు.

## రుద్రారంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** రుద్రారం గ్రామంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. మద్దతు ధర గ్రేట్ ఏ రకంకు రూ.2,320గా,సాధారణ రకంకు రూ.2,300లు ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం రైతుల పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలుకు రూ.500లు బోనస్ ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మాడెమో నరసింహులు, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, నాయకులు భూపాల్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ కృష్ణ కిషోర్,ఎంఈఓ నాగ్యా నాయక్,ఆర్ఐ కిరణ్, ఆర్ఐ గాయత్రి, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ,కొల్లి నరసింహులు, చిర్ప సత్యం, ఎరుకలి రాము,రుద్రారం రవి వెంకట్ రెడ్డి,నరసింహారెడ్డి, రమేష్ జి,తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి – 2025 చట్టంపై రెవెన్యూ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు – 2025 చట్టంపై తహసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, ఆర్ఐలు, ఇతర రెవెన్యూ సిబ్బందితో పాటు ఇతర అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అందరికీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను వివరించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు,అర్.డి. ఓ నవీన్,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,డి.సి. ఓ శంకరా చారి,డి.అర్.డి. ఓ నర్సింహులు హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఉన్న ధరణి స్థానంలో భూభారతి భూమి హక్కుల రికార్డు – 2025 చట్టాన్ని కొత్తగా తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టంపై రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. చట్టంలోని అన్ని నియమాలను చదివి తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే అవగాహన కార్యక్రమంలోనే అడిగి నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు.న్యాయ సేవ సంస్థలు,ఇతర సంస్థలు,వ్యవస్థల ద్వారా పేదలకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల వారికి, మహిళలకు ఉచిత న్యాయ సహాయం, సలహాలు ఈ చట్టం ద్వారా అందించాలి.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలి ఇలాంటి నియమం భూమి చట్టాల్లోఉంచడం దేశంలో ఇదే మొదటి సారి అన్నారు. చట్టం ముఖ్యంగా తహసిల్దార్లు చట్టం లోని ప్రతి ఒక్క అంశం పైన అవగాహన సాధించాలన్నారు. ప్రభుత్వం ఈ నూతన చట్టం ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపించనుందని తెలిపారు. తహసిల్దారు చేసిన మ్యూటేషన్లు, జారీ చేసిన పాస్ పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డిఓకు లేదా కలెక్టర్కు అప్పీలు చేసుకునేలా రెండు అంచల అప్పీలు వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. అదేవిధంగా వారసత్వంగా సంక్రమించే భూముల మ్యూటేషన్ల విషయంలో నోటీసులు జారీ చేయాల్సిన ప్రక్రియపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.భూ భారతి చట్టం– 2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క భూకమతానికి యూనిక్ ఐడి భూదార్ ఇవ్వడం గురించి కూడా తెలియజేశారు. రైతులకు అవగాహన కార్యక్రమాలు భూ భారతి చట్టం– 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఏప్రిల్, 17 నుండి మండలాల వారీగా రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి చట్టంపై అవగాహన, అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు. రైతులతో అవగాహన కార్యక్రమాల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్ లకు కలెక్టర్ సూచించారు.

## సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయం హుండి ఆదాయం రూ.12.67 లక్షలు



**చారకొండ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనేఆపర భద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని సిరసనగండ్లలోని ఆయోధ్యనగర్ (గుట్ట) వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ సంలో బుధవారం హుండిని లెక్కించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఇటివల ముగియడంతో ఈసందర్భంగా హుండిని లెక్కించినట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో అం జనేయులు తెలిపారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ దేరం రామశర్మ మాట్లాడుతూ హుండి ఆదాయం రూ.12.67.915 లక్షలు, వెండి 400 గ్రాములు వచ్చినట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం కంటే రూ. 4.40.937 లక్షలు ఆదాయం ఎక్కువగా వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఇండోనేషియకు చెందిన రూ.2వేల కరెన్సీ నోటును భక్తుడు హుండిలో వేసినట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ తెలిపారు. హుండి లెక్కింపులో దేవదాయ, ధర్మదాయ శాఖ నాగర్ కర్నూల్ డివిజన్ పరిశీలకురాలు వీణధరి, తహసీల్దార్ అద్దంకి సునిత, ఎస్ఐ శంషుద్దీన్, యూనియన్ బ్యాంకు మేనేజర్ నరసింహ, సిరసనగండ్ల పంచాయతీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఆలయ మేనేజర్ నిరంజన్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ దేరం కోదండరామశర్మ. ఆలయ అర్చకుడు దేరం మురళీదర్ శర్మ, దేరం లక్ష్మణశర్మ, సిరసనగండ్ల గ్రామస్థులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యం



**బిజినేపల్లి మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో బుధవారం కూచకుళ్ల ఫౌండేషన్ ద్వారా ఉచితంగా 10 గ్రీన్ బోర్డులను ప్రిన్సిపాల్ సుమతికి అందజేసి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు అవసరమైన సహాయ సహాకారాలు అందిస్తానని అన్నారు. గతంలో పాఠశాలకు స్టడీ చైర్స్ అందించినట్లు తెలిపారు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని వసతులను సద్వినియోగం చేసుకొని అత్యున్నస్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థి స్వయంగా గీసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి చిత్రపటాని ఆయన అందజేయగా విద్యార్థిని అభినందించారు. అలాగే లట్టుపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాని ప్రారం చించి రైతులను ఉద్దేశించి మాట్లాడారు రైతులు ప్రభుత్వ నిబంధన మేరకు దాన్యం తీసుకొచ్చి ఎక్కడిక్కడ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని, అలాగే ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరతో పాటు బోనస్ లబ్ది అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం విజయ, మాజీ ఎంపీటీసీలు మారేపల్లి చం ద్రగౌడ్, రామచంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, వెంకటస్వామి, హరీష్ రెడ్డి, మాజీ సర్పంచులు మస్నూరి అవంతి శంకర్, అమృత్ రెడ్డి, గోవిందు నాయ బిక్ తిరుపతయ్య, మిద్దె శ్రీశైలం బంగారి పర్వతాలు, మాన్యనాయక్, లేట్ల బాలస్వామి, సైదులు, నరేందర్ గౌడ్, ఖలీల్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 18న జిల్లాస్థాయి షూటింగ్ బాల్ ఎంపికలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఐలయ్య ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18న శుక్రవారం ఉదయం 10 గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో నారాయణపేట జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికలకు షూటింగ్ బాల్ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పిఈటి రమేష్ కుమార్ బుధవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. నారాయణపేట జిల్లాలోని 2008 తర్వాత జన్మించిన బాలబాలికలు అర్హులని ,వారు బోనఫైడ్, ఆధార్ కార్డుతో ఎంపికలలో పాల్గొనాలని కార్యదర్శి రమేష్ తెలిపారు. అలాగే మహబూబ్ నగర్ జిల్లా, వనపర్తి జిల్లా క్రీడాకారులకు షూటింగ్ బాల్ ఎంపికలను మక్తల్ లోనే నిర్వహించి ఎంపిక చేస్తామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. ఆసక్తిగల బాలబాలికలు ఈ నెల 18న మక్తల్ స్టేడియం గ్రౌండ్ లో రిపోర్టు చేయాలని ఆయన తెలిపారు .ఈ ఎంపికలలో క్రీడా ప్రతిభను చాటిన బాలబాలికలను ఎంపిక చేసి ,ఈ నెల 25 నుండి 27 వరకు నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం, బిజ్వార్ గ్రామంలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని వారు తెలిపారు. మిగతా వివరాలకు 77 02 71 31 39, 9666745851.ను సంప్రదించగలరు.

## శ్రీ అంబాత్రయ క్షేత్ర పీఠాధిపతి డా.ఆదిత్య పరాశ్రీ స్వామీజీ ఘనంగా జన్మదిన వేడుకలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** శ్రీ అ0బాత్రయ క్షేత్ర పీఠాధిపతి డాక్టర్ ఆదిత్య పారాసి స్వామీజీ వారి జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం నాడు దేవరకద్ర మండల నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు మరియు మూడ జిల్లా మాజీ సభ్యులు గురుస్వామి కర్ణం రాజు. స్వామివారిని దర్శించుకుని వారికి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో నవీన్ గౌడ్, కిశోర్ గౌడ్ తదితరులు స్వామీజీని ప్రత్యక్షంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకు ముందు భక్తుల ఉత్సాహంతో, ఆధ్యాత్మికతతో నిండి, క్షేత్రంలో ప్రత్యేక పూజలు, హెూమాలు, అన్నదాన కార్యక్రమాలు చెప్పటారు.

## కొండాపూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి,మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగంతో కలిసి ప్రారంభించారు.ప్రభుత్వం వరి ధాన్యం మద్దతు ధర గ్రేట్ ఏ రకంకు రూ.2,320గా, సాధారణ రకంకు రూ.2,300లు ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం రైతుల పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలుకు రూ.500లు బోనస్ ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు కారుకొండ భూపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా యువత అధ్యక్షులు వాసు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ, కోట్ల రాజేష్, గోపాల్ నాయక్, కొల్లి నరసింహులు, చిర్ప సత్యం, ఎరుకలి రాము, బంక ఆంజనేయులు, రాజశేఖర్, బంక వెంకటయ్య మచ్చేందర్, తిరుపతయ్య, నరసింహులు పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** పశుపెంపకందారులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పకుండా వేయించాలని పశు వైద్యాధికారి రమణ సిద్దార్థ్ సూచించారు. బుధవారం మండలంలోని ఆలంపల్లి లో పశువులకు ముందస్తుగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ పశువుల నోటిలో,కాలిగిట్టల మధ్యన పుండ్లు రావడం,అధిక జ్వరం ,పశువులు చొంగ కారుస్తూ ఉండటం గాలి కుంటు వ్యాధి లక్షణాలన్నారు.ఈ వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుందని తెలిపారు. ముఖ్యంగా ఈ వ్యాధి సోకిన పాడి పశువుల్లో పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఎద్దులకు వ్యాధి వ్యాపించిన తర్వాత బలహీనపడిపోయి వ్యవసాయ పనులకు పనికిరావన్నారు. కాబట్టి పశుపోషకులు తమ పశువులకు వ్యాధి వచ్చిన తర్వాత వైద్యం చేయించుకోవడం కంటే ముందుగానే వ్యాధి నివారణ టీకాలు తప్పక వేయించాలని పశు వైద్యాధికారి కోరారు. మండలంలో 150 పశువులకు,10 గేదేలకు టీకాలు వెసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణా నికి 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం. వి జె ఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలం లోని అమ్మపల్లి గ్రామాలో నిరుపేద కుటుంబానికి చెందిన శివప్ప ,నర్సమ్మ దంపతులకు ఇంటి నిర్మాణం కోసం వి జే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం దించడం జరిగిందని వర్కటం జగన్నాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం వి జె ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం ద్వారా నిర్మించబడిన నూతన గృహప్రవేశం కార్యక్రమానికి వర్కటం జగన్నాథ్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వర్కటం జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ అమ్మపల్లి గ్రామానికి చెందిన శివప్ప నరసమ్మ దంపతులు నన్ను సంప్రదించగా అమ్మపల్లి గ్రామానికి వచ్చి వారి జీవన స్థితిగతులను చూసి చలించిపోయి నూతన ఇంటి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భముగా కుటుంబ సభ్యు లు ,గ్రామస్తులు వీజెఆర్ గారిని అభినందించారు, అనంతరం గ్రామంలో జరిగిన బిరప్ప ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చెయ్యాలి : జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాలు నందు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ పథకం క్రింద అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, పూర్తి పారదర్శకంగా ఎంపిక ఉండాలన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఎంపీడీవోలకు ఆదేశించారు. గ్రామ స్థాయిలో అధికారులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పర్యవేక్షణకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. ఎంపీడీఓలు క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో స్థలాలను గుర్తించి బేస్మెంట్ నిర్మాణం నిర్ధారించాలని ఆదేశించారు. ఎంపిక చేసిన గ్రామంలో ఒక ఇల్లు నిర్మించి, తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించడానికి లబ్ధిదారులు ఆలస్యం చేయకూడదని, వీలైనంత త్వరగా పనులు మొదలు పెట్టేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులు, సౌకర్యాలు పూర్తిగా వినియోగించుకుని నిర్మాణాలు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పై సమీక్ష ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజు యువ వికాసం క్రింద జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ క్రిస్టియన్ మైనారిటీ ల నుండి వచ్చిన దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలు ప్రభుత్వ సూచనల ప్రకారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగ రావు, డిపిఓ నాగేంద్రం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యుల బృందం పర్యటన



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ నల్గురు సభ్యుల బృందం బుధవారం జిల్లాలో పర్యటించారు. కమీషన్ సభ్యులలో వందన గౌడ్, వచన్ కుమార్, మరిపల్లి చందన, ప్రేమ్ లత అగర్వాల్ లు ఉన్నారు. కమీషన్ సభ్యులు ముందుగా శిశుగృహను సందర్శించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం వారికి స్వాగతం పలికారు తర్వాత సభ్యులు శిశుగృహ లో పిల్లల గురించి అక్కడ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు పిల్లల గురించి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆ పిల్లలకు అకుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపి చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా వంటగది సందర్శించి మంచిగా పరిశుభ్రంగా ఉందని కితాబు ఇవ్వడం జరిగింది. జిల్లాలో బాలల కార్మికుల గురించి బాల్య వివాహాల గురించి మాట్లాడుతూ లీగల్ యాక్షన్ పెరగడం వల్ల కేసెస్ రిపోర్టింగ్ పెరుగుతుందని దానివల్ల పిల్లలకు సోషల్ ఎకానమిక్ ఎడ్యుకేషనల్ రిహాబిలిటేశన్ చేయాలని అన్నారు. అలాగే ప్రతి శిశువుకు ప్రత్యేక కేర్ ప్లాన్ ఉండాలని సూచించారు. ఫోక్సో యాక్ట్ లో సపోర్ట్ పర్సన్ నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించారు. స్పెషల్ నీడ్ చిల్డ్రన్ ను ఎలా హ్యాండిల్ చేయాలి అనేది జూమ్ మీటింగ్ ద్వారా కెపాసిటీ బిల్డింగ్ ప్లాన్ చేయాలని సభ్యులు వందన ఆదేశించారు. మెంటల్ ఇల్నెస్ చైల్డ్ విషయంలో కమిషన్ తగిన సహాయం చేస్తుందని తెలిపారు. అలాగే కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశమైన బాలల హక్కుల గురించి గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు డిస్టిక్ ఇన్స్పెక్షన్ కమిటీ గురించి రివ్యూ చేసి క్వార్టర్లీ ఒకసారి చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ విజిట్ చేయాలని సూచించారు. స్పెషల్ నీడ్ చిల్డ్రన్ ఫుడ్ గురించి వారికి కావలసిన ఉపకరణాల గురించి మాట్లాడడం జరిగింది. పిల్లలకి సంబంధించిన చట్టాలు హక్కుల పైన కమిషన్ తగిన సూచనలు సలహాలు ఇస్తుందని అలాగే కెపాసిటీ బిల్డింగ్ కూడా ఇస్తుందని దాని ప్రకారం పని చేయాలని మాట్లాడారు. అలాగే చిల్డ్రన్ ఇన్ కాన్ఫ్లిక్ట్ విత్ లా గురించి ఆరా తీశారు. ఆఫ్టర్ కేర్ ప్రోగ్రాం గురించి ప్రొటెక్షన్ గురించి కమిషన్ రివ్యూ చేయడం జరిగింది. జిల్లాలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జువెనైల్ జస్టిస్ బోర్డ్, స్టేట్ హెూమ్ విజిట్ చేసి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్పర్సన్ నయీమొద్దీన్, సిడబ్ల్యూసి సభ్యులు మాణిక్యప్ప, విజయకుమార్, జె జె బి మెంబర్ ఇస్తేర్ గ్రేస్, సిడిపిఓ శైల శ్రీ, ఏసిడిపిఓ వెంకటమ్మ, డిసిపిఓ నర్మద, శిశుగృహ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెంచి, నమోదు శాతాన్ని పెంచాలి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదును పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూల్ మండలంలోని గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోస్టర్ను కార్పొరేట్ స్థాయిలో రూపొందించి అందరిని ఆకట్టుకునేలా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి .కురుమయ్య అడ్మిషన్లు ప్రారంభమైనట్టు వినూత్నంగా రూపొందించిన కరపత్రాన్ని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ రమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఉచితంగా బుక్స్, యూనిఫామ్స్, క్వాలిటీ ఎడ్యుకేషన్, డిజిటల్ క్లాస్ రూమ్, ప్యూరీఫైడ్ డ్రింకింగ్ వాటర్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వంటి సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సంస్కారం విలువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈ పోస్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకునేలా రూపొందించిన ప్రధానోపాధ్యాయుడు కురుమయ్యను డిఇఓ అభినందించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చేయడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించడం, మన ప్రభుత్వ బడిలో ప్రజలను భాగస్వాములను చేయడం వంటివి కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు చేపట్టాలని ఆయన సూచించారు. నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా వారిని ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, రెండు జతల ఉచిత ఏకరూప దుస్తులను అందించడంతోపాటు అనుభవజ్ఞులైన నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యనందిస్తూ విద్యార్థులకు సంస్కారంతోపాటు విలువలను నేర్పి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత కేవలం ప్రభుత్వ పాఠశాలల పైనే ఉంటుందని, ఆ విధమైన అవగాహన గ్రామస్థాయిలో తల్లిదండ్రులకు కల్పించేందుకు ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేలా ఉపాధ్యాయులు పని చేయాలని డిఇఓ రమేష్ కుమార్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి, గుడిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి కురుమయ్య, ఏసి రాజశేఖర్ రావు, స్కూల్ గేమ్ కార్యదర్శి పాండు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**గండీడ్ మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరమని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుపేదలు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న 15 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పథకం వల్ల పేదలకు ఎంతో ఆర్థికంగా మేలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు గౌడ్, రామకృష్ణారెడ్డి,వెంకటేష్, మైబయ్య,రవి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** కొర్రతండా గ్రామ పంచాయతీలో కొర్ర చొక్లి (70)అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూ,లు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## కార్యకర్తల ఆర్థిక సహాయం.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** కోర్రతాండ లో కోర్రచోక్లీ అనారోగ్యంతో మరణించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 5000 రూ,ఆర్థిక సాయం అందించారు.

## వివాహ వేడుకల్లో అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ షా గార్డెన్స్ లో బాలనగర్ మండల్ కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెక్కల కుమార స్వామి ముదిరాజ్ కుమారుడు రాజేందర్ వివాహ వేడుకల్లో పాల్గొని,నూతన వధువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.తదితరులు.

## అంత్య క్రియల్లో పాల్గొన్న నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎనుముల తిరుపతి రెడ్డి




**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన మహిపాల్ గౌడ్ అనారోగ్యం మృతి పట్ల ఆయన కుటుంబానికి నియోజక వర్గ ఇంచార్జీ తిరుపతి రెడ్డి తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, అండగా ఉంటాం అన్నారు, కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ, మాజి ఎంపీపీలు ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మండల వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



**కోస్గి మేజర్ న్యూస్ :** మద్యం మత్తులో ఉరేసుకుని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గండీడ్ మండల పరిదిలోని మన్సూర్ పల్లి గ్రామ పరిదిలోని పుర్యానాయక్ తాండాలో చోటు చేసుకుంది. మృతుని భార్య అంజిబాయి తెలిపిన వివరాల ప్రకారం తన భర్త తుల్చ్యా నాయక్(35) వేసవి సెలవులు వస్తున్నందున పిల్లలను తనతో పాటు తమ ఊరికి తీసుకెల్దామని రాగా బార్యబర్తల మధ్య స్వల్ప వాగ్వివాదం జరగడంతో మద్యం మత్తులో పొలం దగ్గర ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన బందువులు 108 కి సమాచారం ఇవ్వడంతో కోస్గి ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా అప్పటికే మరణించినట్టు వైద్యులు తెలెపారు. మృతునికి బార్య, ఓ కూతురు, కొడుకు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలో విద్యుత్తు లైను మరమ్మత్తుల కోసం ఐదు గంటలు విద్యుత్ అంత రాయం ఉంటుందని ఇన్చార్జి ఎలక్ట్రిసిటీ ఏఈ వెంకటేష్ బుధవారం తెలిపారు. మండల పరిధి లోని 33/11%ఎజ% పోల్కంపల్లి తో పాటు , 33/11 %ఎజ% జాజాల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో గురువారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తును నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎస్సై ఎన్ రాజశేఖర్‌ని సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు




**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ నూతన ఎస్సైగా భాద్యతలు చేపట్టిన ఎన్.రాజాశేఖర్ ని ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గున్ముకుల మాజీ ఎంపీటీసీ డి.సుధీర్ కుమార్ రావు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కే.శివరెడ్డి , టౌన్ ప్రెసిడెంట్ డి.మల్లేష్ గౌడ్ , బీ.సీ సేల్ అద్యక్షుడు వడ్ల శాంతి కూమార్ ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చాకలి చంద్రశేఖర్ ,జుట్ల సత్యనారాయణ గౌడ్ , టీ. శ్రీనివాస్ గౌడ్, లంకాలా గోపాలయ్య గారు,కర్రె నర్సింహులు ,గుండు బాలయ్య మేస్త్రి,బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు నాసర్ ,మెకానిక్ భాను యువజన విభాగం నాయకులు కృష్ణ దాస్, ఇర్ఫాన్,వీరేష్ గౌడ్, కర్వనవీన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హరిజనవాడ కాలనీకి చెందిన యాప చెట్టు భాగ్యమ్మ (58) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షులు మంగ దొడ్డి నాగశేష్ యాదవ్ వెంకటయ్య మేస్త్రి బాలయ్య చంద్రశేఖర్ కొంకలి కృష్ణయ్య కవెల రాములు కర్రోళ్ల శ్రీరాములు ధన్వాడ నాగరాజు శ్రీశైలం కొంకలి వెంకటేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## నివాళులు అర్పించిన నాయకులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని తంగిడి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ డా"ఈశ్వర గౌడ మాలి పాటిల్ మంగళవారం అనారోగ్య కారణాలతో స్వర్గస్తులైయ్యారు. ఆనంతరం కర్ణాటక గగద లోని రోనా పట్టణంలో ఆయన అంత్యక్రియలు జరగగా, బుధవారం కృష్ణ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో అఖిల పక్ష నాయకుల అధ్వర్యంలో ఈశ్వర గౌడ మాలి పాటిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన అకాల మరణాన్ని చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట మాజీ సర్పంచ్ వై.శివప్ప,రాధ మహదేవ్, అమర్ కుమార్ దీక్షిత్, నారాయణ బట్,విజయప్ప గౌడ,సంగప్ప, శంకర్ నాయక్,డికె కిష్టప్ప, మహదేవ్ ,శంకరప్ప , శక్తి సింగ్, అఖిల పక్ష నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర టు వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కార్యకర్తల సమాయత్తం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఈ నెల 27 న ఛలో వరంగల్ సభను ఘనవిజయంగా నిర్వహించేందుకు దేవరకద్ర నియోజకవర్గకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జెట్టి నరసింహా రెడ్డి వారి ఆధ్వర్యంలో మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించబడింది. కార్యకర్తలతో సమావేశం అనంతరం ఛలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , మండలంలోని ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ లు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ అంకుర్ డేవిడ్‌కు దళిత రత్న అవార్డు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జే టెన్ టీవీ జర్నలిస్టు అంకుర్ డేవిడ్ దళితరత్న అవార్డు అందుకున్నారు. ప్రభుత్వం షెడ్యూల్ కులాలు మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా 2025 అవార్డులను హైదరాబాద్ లో ప్రధానం చేసింది. ఈ మేరకు జర్నలిస్టు అంకూర్ డేవిడ్ ఉషా కమిటీ రాష్ట్ర చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగ డేవిడ్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దళిత జర్నలిస్టులను ఐక్యం చేయడం, వారి హక్కులను సాధించడమే తమ ధ్యేయమన్నారు. అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. ప్రభుత్వానికి, జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, దళిత సంఘాల నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హరిజనవాడ కాలనీకి చెందిన యాప చెట్టు భాగ్యమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబానికి మానవతా దృక్పథంతో కర్రోళ్ల స్వప్న భాస్కర్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం కింద అందజేశారు ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్ ఓంకార్ రామచంద్రయ్య బాలమసి తదితరులున్నారు.

## ఎస్సై ఎన్ రాజ శేఖర్ ని సన్మానించిన ఉపాధ్యాయుడు మోహన్ నాయక్




**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ నూతన ఎస్సైగా భాద్యతలు చేపట్టిన ఎన్.రాజాశేఖర్ ని ముడుగుల మల్లయ్య తాండకు చెందిన మోహన్ నాయక్ సన్మానించారు. ఇటీవల డీఎస్సీలో టీచర్ ఉద్యోగం సంపాదించిన మోహన్ నాయక్ ను ఎస్సై రాజశేఖర్ అభినందించారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్వకుర్తి పట్టణానికి నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను బుధవారం మంజూరు చేసింది. ఈ మేరకు హెూంశాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య కు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, మేజర్‌న్యూస్:** దేవరకొండ నియోజవ ర్గంలోని ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అరవిందు చారి, కార్తీక్ చారి కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. కల్వకుర్తిలో బాధిత నివాసాలకు చేరుకొని పార్థివ దేహాలకు ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇరు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి మనో ధైర్యం కల్పించారు, బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు, ఆయన వెంట పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్, నాయకులు బృంగి ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## గాయపడిన యువకుడిని పరామర్శిచిన మాజీ సర్పంచ్



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన ఒగ్గు కిరణ్ రోడ్డు ప్రమాదం గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. కిరణ్ ను గ్రామ మాజీ సర్పంచ్ మొక్తల శేఖర్ బుధవారం పరామర్శించారు. అనంతరం రూ .5 వేల ఆర్థిక సహాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో కుప్పగండ్ల మాజీ వార్డ్ మెంబర్ గోరేటి పారేశా , గోరేటి కుమార్ , అంబేద్కర్ సంఘం వైస్ ప్రెసిడెంట్ గోరేటి శ్రావణ్ కుమార్ ,గోరేటి దశరథం ఊర జంగయ్య, కిన్నెర శివకుమార్ ,బూత్కూర్ కిరణ్ కుమార్. గోరేటి బుజ్జయ్య. చలిచీమల జంగయ్య.గోరేటి సైదులు, గోరేటి బాలస్వామి, గోరటి లక్ష్మయ్య. గోరేటి రాజు. గోరటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## కన్నీళ్లు మిగిల్చిన వడగండ్ల వాన



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో మంగళవారం కురిసిన అకాల వడగండ్ల వాన అన్నదాతలకు కన్నీళ్లను మిగిల్చింది. వరి పంట చేతికొచ్చే దశలోనే వడగండ్ల వానకు వరి నేలవాలింది. అలాగే మొక్కజొన్న, మామిడి పూత,కాత సైతం రాలిపోయాయి,ఈవడగండ్ల వానకు రుద్రారం రైతులు తీవ్రంగా నష్టపోయారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న శివరాజ్ పాటిల్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి గ్రామానికి చెందిన మ్యాకల్ శివప్ప పార్వతి ల కూతురు గంగోత్రి వివాహానికి మండల మాజీ జడ్పీటీసీ తనయుడు, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్ హాజరయ్యారు. బుధవారం కర్ణాటక యాద్గిర్ లోని కొంకల్ లో లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో జరిగిన వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబాయ్ భీమ్,బసన్న గౌడ, వెంకటేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

### - పాలడుగు సుధాకర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ విమర్శించారు. బుధవారం రోజు ఆ యూనియన్‌ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన జిల్లా సదస్సుకు ఆయన ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న మున్సిపల్ ,గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయడంలో ప్రభుత్వాలకు మనసు రావాట్లేదని విమర్శించారు . మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్నా 4 నేలల వేతనాలు వెంటనే ఇవ్వాలి గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కారోబార్ బిల్ కలెక్టర్ లకు జూనియర్ పంచాయతీ కార్యదర్శి హెూదా ఇవ్వాలని నెల నెల రెగ్యులర్గా వేతనాలు ఇవ్వాలని కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. చట్టాలన్నిటిని దేశ ప్రధాని నరేంద్ర మోడీ యజమానులకు అనుకూలంగా మారుస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారని దాన్ని కార్మిక వర్గం ఐక్యంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. మే 20న జరిగే జాతీయ సమ్మెలో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ప్రదర్శనలు ,సభలు విజయవంతం చేయాలన్నారు. 8 గంటల పని దినాన్ని బిజెపి పాలిత ప్రాంతా రాష్ట్రాల్లో 12 గంటలకు పెంచారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఈ సదస్సుకు సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ అధ్యక్షత వహించగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు సాయిలు, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నేత బాలయ్య మున్సిపల్ గ్రామపంచాయతీ జిల్లా నాయకులు చంద్రప్ప, అశోక్ ,హనుమంతు ,యర్రన్న,కాశమ్మ,నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణాలు సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు

### - వనపర్తి పాత బజార్లో శ్రీశ్రీశ్రీ ధక్షణ కాలికాంబ కొమటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆలయ నిర్మాణాలు, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు, మన సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలుగా చెప్పుకోవచ్చునని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు వనపర్తి పట్టణంలోని పాత బజార్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడే జరుగుతున్న హెూమాలను సందర్శించిన ఎమ్మెల్యేకు పండితులు వేదాశీర్వచనం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో ప్రజల మధ్యన సఖ్యత ఏర్పడుతుందని సమిష్టిగా నిర్వహించుకునే ఈ కార్యక్రమాల వలన పండగ వాతావరణం నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు ఆలయ నిర్మాణంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి 3లక్షల 50 వేల రూపాయల" ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు శాలువాలతో సన్మానం చేశారు కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట,మేజర్ న్యూస్ :** గ్రామాలలో రైతులు దళారులను నమ్మి ధాన్యం విక్రయించి మోస పోవద్దని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం చిన్న చింతకుంట మండల కేంద్రంతో పాటు మండలంలోని కురుమూర్తి అల్లిపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటామని, రైతులు వారు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని, మద్దతు ధరతో పాటు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వస్తుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప తహసిల్దార్ కె ఎల్లన్న ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఐకెపి ఏపిఎం విష్ణు చారి మండల వ్యవసాయ అధికారి రాజేష్ ఖన్నా మండల గిర్ధవరి తిరుపతయ్య పంచాయతీ కార్యదర్శి సంతోష్ ఏ ఈ ఓ రాజేష్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ రెడ్డి మాజీ కోఆప్షన్ మహిమూద్ వెంకటేష్ జి జి పౌలు శేఖర్ ప్రతాప్ వజీర్ బాబు జాకీర్ ఆత్మలింగం గంజి బాలరాజ్ గూడూరు శేఖర్ సురేష్ భరత్ కుమార్ రెడ్డి కురుమన్న చాకలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం : ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలం తర్నికల్ తండా గ్రామ పంచాయతీకి చెందిన రాత్లావత్ జంకూ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ్యా నాయక్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 5వేల రూపాయల ఆర్థిక సాయం తన అనుచరుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ ,మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు రుక్ముద్దీన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్యనాయక్, దేవయ్య, కృష్ణ, భాస్కర్,నేనావత్ భాను, చిన్యానాయక్, పాండు నాయక్, సక్రు నాయక్,సాంబ నాయక్, చంద్రయ్య, రవి నాయక్, అత్యా నాయక్, రామ్ లాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

## గవర్నమెంట్ లెక్చరర్ సుదర్శన్ ను పరామర్శించిన రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల%శీ% కడుకుంట్ల గ్రామానికి చెందిన వదల సుదర్శన్ అడ్డాకల్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం సుదర్శన్ బ్రెయిన్ స్టోక్ కు గురి కావడం తో నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సుదర్శన్ ను పరామర్శించారు. ఆరోగ్యం నిలకడగా మెరుగుపడుతుందని ధైర్యంగా ఉండాలని సుదర్శన్ కుమనోధైర్యం చెప్పారు. డాక్టర్లతో సుదర్శన్ ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## ప్రతి గ్రామంలోనూ గర్భిణీ స్త్రీలకు పోషణ పక్షం పై అవగాహన సదస్సు తెలియజేయాలి



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ లో బుధవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా ఎంపీడీవో శ్రీనివాసరావు,వైద్యాధికారి శరత్ చంద్ర,డిస్టిక్ కో ఆర్డినేటర్ నరేందర్ హాజరయ్యారు. గర్భిణీలు, బాలింతలు ఆకుకూరలు,గుడ్డు, పాలు లాంటి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం జరుగుతుంది.కావున గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోమన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పరాంకుశం, సూపర్వైజర్లు అరుణ, కమల, గీత కుమారి, వెంకటేశ్వరమ్మ,జ్యోతి,సుశీల గర్భిణీలు బాధితులు పాల్గొన్నారు.

## ఆదిత్య పరాశ్రీ స్వామి జన్మదిన వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** అంబాత్రాయ క్షేత్రం వ్యవస్థాపకులు ఆదిత్య పరాశ్రీ స్వామి జన్మదిన వేడుకలు బుధవారం మండలంలోని కున్సి గ్రామంలోని బనదఎల్లమ్మ దేవి ఆలయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి నూతన దేవాలయం శిలా మంటపం నిర్మాణం కొరకు ఆదిత్య పరాశ్రీ స్వామి విచ్చేసి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. అనంతరం స్వామి జన్మదినం సందర్భంగా గ్రామ పెద్దలు, అఖిల పక్ష నాయకులు ఆదిత్య పరాశ్రీ స్వామివారికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ పూజారి శరణప్ప,సోమ శేఖర్ గౌడ్,నల్లే నర్సప్ప, శ్రీనివాసులు, మహదేవ్, హన్మంతు, నాగేశ్వరరావు, ఆంజనేయులు గౌడ్,బన్నప్ప, మహిళలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు నష్టపరిహారం అందజేసిన ఫారెస్ట్ అధికారులు



**లింగాల, మేజర్ న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతంలోని పెద్దపులి, చిరుత పులి దాడుల్లో చనిపోయిన పశువుల 3 యజమానులకు 33 వేల రూపాయలు నష్టపరిహారం బుధవారం అందజేసినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఈశ్వర్ తెలిపారు. మారేడుదిన్నే కు చెందిన బాలయ్యకు 13 వేల రుపాయలు, క్యాంప్ రాయవరం గ్రామానికి చెందిన శేఖర్ కు 10 వేల రూపాయలు, పాత రాయవరం గ్రామవాసి మహేష్ కు 10 వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిప్యూటీ ఆర్వో జయదేవ్ ,ఎఫ్ ఎస్ ఓ రాంబాబు, ఎఫ్ బి ఓ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పీర్లగుట్ట అంగన్వాడి కేంద్రంలో బాలామృతం వంటకాలు నిర్వహించిన రామచంద్రమ టీచర్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రం లో పీర్లగుట్ట ఒకటవ అంగన్వాడి సెంటర్ లో బాలామృతంతో రకరకాల వంటలు నిర్వహించడం జరిగింది. పిల్లలకు కొత్త విధంగా బాలామృతంతో చేసి తినిపించడం వల్ల వాళ్ళు ఇష్టంగా తింటారు దీనిపై తల్లులకు అవగాహన నిర్వహించడం జరిగింది.ఇది తినడం వల్ల పిల్లలు బలంగా ఆరోగ్యంగా ఉంటారు శ్యామ్ మామ్ పిల్లలు కూడా లోపోషణ , లేకుండా తగ్గిపోతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సూపర్వైజర్ జ్యోతి అంగన్వాడి టీచర్స్ రామచంద్రమ్మ, సులోచన ,కృష్ణవేణి,ఈశ్వరమ్మ ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ ఆయమ్మ పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు బ్యాగ్స్,నోట్ బుక్స్, ప్యాడ్లు పెన్నులు పంపిణీ



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో అక్షయ రెడ్డి టెక్నో ప్లే స్కూల్ లో మేడిశెట్టి వంశీఖ పుట్టినరోజు సందర్భంగా ముగ్గురు అనాధ పిల్లలకు నిడుగుర్తి గ్రామానికి చెందిన తల్లి తండ్రి లేని ఒకే కుటుంబానికి చెందిన మౌనిక నాలుగో తరగతి విద్యార్థినికి, తరుణ్ యూకేజీ విద్యార్థికి, రాయకోడ్ గ్రామానికి చెందిన అజయ్ బన్నీ 4 వ తరగతి విద్యార్థికి స్కూల్ బ్యాగ్స్, నోట్స్, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్, పేస్టు, బ్రష్లు, వాటితో పాటు వేస్టేజ్ మార్కెటింగ్ కంపెనీకి సంబంధించిన విద్యార్థులు వాడుకోవడానికి నిత్యం ఉపయోగించే హెయిర్ ఆయిల్, షాంపూ బాటిల్స్, నీమ్ సబ్బులు, పౌడర్ తల్లి తండ్రి లేని పిల్లలకు అందజేయడం జరిగింది, అక్షయ రెడ్డి టెక్నో ప్లే స్కూల్ డైరెక్టర్ అక్షయ రెడ్డి మాట్లాడుతూ.. అనాధ పిల్లలకు ఈ విధంగా సహాయం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు, వేస్టేజ్ కంపెనీ గోల్డెన్ స్టార్ ప్రకాష్ మాట్లాడుతూ.. వేస్టేజ్ కంపెనీ న్యూ బ్రాంజ్ డైరెక్టర్ మేడిశెట్టి హరికృష్ణ కూతురు పుట్టిన రోజు సందర్భంగా మమ్మలను ఆహ్వానించి మా కంపెనీ ప్రొడక్ట్స్ అనాధ పిల్లలకు అందజేసిన సందర్భంగా వారిని అభినందించారు, ఈ కార్యక్రమంలో అక్షయ రెడ్డి టెక్నో ప్లే స్కూల్ డైరెక్టర్ అక్షయ రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ రమ్య, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, వేస్టేజ్ గోల్డెన్ స్టార్ ప్రకాష్, గోల్డెన్ స్టార్ సౌరప్ప, సిల్వర్ స్టార్ నాగరాజు, మేడిశెట్టి హరికృష్ణ, త్రివేణి, అనుమ వీర పవన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పరీక్షలలో సత్తాచాటిన విద్యార్థులు : అభినందించిన కరస్పాండెంట్ ఖాజామైనద్దిన్



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో భారతి టాలెంట్ స్కూల్ కి చెందిన ఏడుగురు విద్యార్థులు గురుకుల పాఠశాలలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఎండి ఖాజమైనద్దిన్ తెలిపారు.ఈ సందర్భంగా సీట్లను సాధించిన విద్యార్థులకు స్వీట్లు తినిపించి అభినందించారు.ప్రతి సంవత్సరం పాఠశాల నుండి విద్యార్థులు పలు పాఠశాలలకు ఎంపిక అవుతున్నారని అందుకు తల్లితండ్రుల ప్రోత్సాహంతో పాటు ఉపాధ్యాయులు కీలకంగా పనిచేయడం వల్లే సాధ్యం అవుతుందన్నారు.సీట్లు సాధించిన విద్యార్థులు ఏటావలి సాద్విన్, కంసాలి వంశీకృష్ణ ,పల్లెపాగ శివ కుమార్,పల్లెపాగఆరాధ్య, గొల్ల దేవాన్ష్ యాదవ్,కొత్తకాపు రోహిత్ రెడ్డి,బొల్లి కార్తీక్ ఆయా గురుకులాలకు ఎంపికయ్యారని వెల్లడించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది రజియా,మమత,సబిత, సత్యావతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న కాశపోగు జాన్



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎస్సీ షెడ్యూల్ కులాలు మహనీయుల జయంతుల ఉత్సవాల సందర్భంగా 2025 అవార్డులను ఎంపిక చేసింది. ఇందులో భాగంగా దళితరత్న అవార్డుకు దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా బుధవారం హైదరాబాదులో కాశపోగు జాన్, డేవిడ్ లు దళిత రత్న అవార్డును అందుకున్నారు. దళితులను ఐక్యం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన కాశపోగు జాన్, డేవిడ్ లకు దళిత రత్న అవార్డు రావడం అభినందనీయమని పలువురు దళితులు కొనియాడారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీతలు కాశపోగు జాన్, డేవిడ్ లు మాట్లాడుతూ. దళిత రత్న అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దళిత జర్నలిస్టులను ఐక్యం చేయడం, వారి హక్కులను సాధించడమే తమ ధ్యేయమన్నారు. అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. దీంతో ఆయన ప్రభుత్వానికి, జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, దళిత సంఘాల నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముగిసిన బండలాగు పోటీలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ కోదండరామ స్వామి జాతరను పురస్కరించుకొని గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బండలాగు పోటీలు నేటితో ముగిసినవి ఈనెల 14 నుండి బండలాగు పోటీలు ప్రారంభమయ్యాయి బుధవారం నాడు 6 పళ్ళ సైజు ఎద్దులచే బండలాగు పోటీలు నిర్వహించారు మొదటి బహుమతి సాయి వర్ధన్ రెడ్డి లక్ష్మీనరసింహ కై నందిన్నె ఎద్దులు 30000 రూపాయలు రెండవ బహుమతి ఆంజనేయ రెడ్డి కంచిపాడు గద్వాల జిల్లా ఎద్దులు 20 వేల రూపాయలు మూడవ బహుమతి వంశీకృష్ణ ఈడుగోనిపల్లి సహదేవుడు ఎద్దులు 15000 రూపాయలు గెలుచుకున్నాయి నాలుగో బహుమతి తిరుపతయ్య ఆరేపల్లి శివ పెద్దకొత్తపల్లి ఎద్దులు 10000 ఐదవ బహుమతి బాలకృష్ణయ్య గోపాల్పేట ఎద్దులు 5000 రూపాయలు గెలుచుకున్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు.

## నేడు పెద్దమందడి భూభారతి పై అవగాహన సదస్సు

### - హాజరు కానున్న ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పథకం రైతులకు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి తెలిపారు భూభారతి పథకంపై రైతులకు ప్రజలకు కల్పించేందుకు ఉదయం11 గంటలకు పెద్దమందడి మండలం మండలకేంద్రం లోనీ రైతు వేదిక దగ్గర ఏర్పాటుచేసిన భూభారతి సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘ రెడ్డి పాల్గొననున్నారు కాబట్టి పెద్దమందడి మండలంలోన మాజీ జడ్పీటీసీ లు మాజీ ఎంపీపీ లు ఎంపిటిసి లు మాజీ సర్పంచ్ అన్ని గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. మండలంలో ఉన్న ఇబ్రహీం నగర్ గ్రామపంచాయతీలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరివి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వరి ధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి ఆదుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సన్న రకం వరి ధాన్యం పండించిన రైతులు కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం విక్రయించిన రైతులకు అదనంగా 500 బోనస్ రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాలప్ప, మండల వ్యవసాయ అధికారి వేమారెడ్డి, ఐకెపిఎపిఎమ్ మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్ గౌడ్, పి శేఖర్, రవి నాయక్, ఇబ్రహీం నగర్ జగన్ గౌడ్, నారాయణ, నాగరాజు ,రామస్వామి, బాలు గౌడ్, మడుగు వెంకటయ్య, ఆంజనేయులు గౌడ్ , మనోజ్ కుమార్, వివో ఏలు రాజు యాదవ్ ,చెన్నయ్య, గ్రామ మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## వాల్ రైటింగ్ రాసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం




**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వాల్ రైటింగ్ రాసి కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపారు. వరంగల్‌లో ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ముమ్మరంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచార హోరు కొనసాగుతోంది. బుధవారం మక్తల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి స్వయంగా గోడలపై వాల్ రైటింగ్ చేసి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని వరంగల్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి. మక్తల్ నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు పి.నరసింహ గౌడ్, రాజేష్ గౌడ్,కొత్త శ్రీనివాస్ గుప్తా, మక్తల్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు,మాగనూర్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి,జుట్ల శంకర్, ఆనంద్ సాగర్, జుట్ల సాగర్, నరసింహారెడ్డి, చైర్మన్ పి బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పల్లెలు ప్రగతి పథంలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి

### - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పల్లెలు ప్రగతి పథంలో అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నదని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌతమ్ పల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, గ్రామ మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్స్,గ్రామ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణంలోని బియ్యం నాణ్యతను, తుకాలను పరిశీలించిన కలెక్టర్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, బుధవారం రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ విధానాన్నిఅదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం , నాగర్ కర్నూల్ తహసిల్దార్ తబితరాణి తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ అన్నారు. రేషన్ దుకాణంలోని బియ్యం నాణ్యతను ,బియ్యం సంచుల తుకాలను పరిశీలించిన అనంతరం , జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలందరికీ నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిందని, అర్హత గల ప్రతి పేదవాడికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ,రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 558 రేషన్ షాపుల ద్వారా 2,43,107 రేషన్ కార్డ్ దారులకు 4946.455 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తద్వారా పేద ప్రజలందరికి లబ్ధి చేకూరుతుందని వివరించారు. జిల్లాలో 100 శాతం చౌక ధరల దుకాణాల ద్వారా అర్హత గల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ పథకం వల్ల పేద మరియు మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.

## ఉచిత కోచింగ్‌ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఉచిత కోచింగ్‌ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో హైదరాబాద్ ఫ్యాకల్టీతో స్థానిక అంబేద్కర్ కళాభవన్‌లో నిరుద్యోగ యువతకు ఎస్సై, పోలీసు కానిస్టేబుల్, వీఆర్వో, వీఆర్ఏ, టెట్, డిఎస్సీ పోటీ పరీక్షలకోసం ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ ను రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ రియాజ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని అశోక్ నగర్, దిల్?సుఖ్?నగర్ కోచింగ్ సెంటర్లకు దీటుగా, అనుభవజ్ఞులైన హైదరాబాద్ ఫ్యాకల్టీ చేత ఉచిత కోచింగ్ ఇప్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. త్వరలో వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు రాబోతున్నాయని వాటి కోసం ఇప్పటినుంచే నిరుద్యోగ యువత కోచింగ్ తీసుకొని సిద్దంగా ఉండాలని ఆయన సూచించారు. కోచింగ్ కు వచ్చే విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని, నిపుణులు తయారు చేసిన మంచి స్టడీ మెటీరియల్స్ ను ఉచితంగా అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ రియాజ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎంతో శ్రమకోర్చి ఈఉచిత కోచింగ్‌ను నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం ఆయన పాడుతున్న తపన చూసి చాలా సంతోషంగా ఉందన్నారు. అనుభవజ్ఞులైన హైదరాబాద్ ఫ్యాకల్టీ చేత వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిరుద్యోగ యువత ఇట్టి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గుండా మనోహర్, శ్రీనివాస్ యాదవ్, అవేజ్, ఫయాజ్, మోయిజ్, ప్రవీణ్ కుమార్, చర్ల శ్రీనివాసులు, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా ఇసుక రవాణా



- ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్ ఎక్కిన ఇసుక ట్రాక్టర్లు
- ట్రాలీలకు నెంబర్ లేకుండానే నడుపుతున్న పట్టించుకోని అధికారులు
- అనుమతులకు మించి ఇసుక తరలిస్తున్నారని ఆరోపణలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నడిగడ్డ తాళ్లపల్లి రామగిరి నుండి అడ్డగోలుగా ఇసుక తరలిస్తున్నారని పలు పత్రికల్లో విమర్శలు వస్తున్నాయి ఇసుక తరలింపులో నిబంధనలకు మించి అనుమతులకు విరుద్ధముగా ఇసుక ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఉదయం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు ఇసుక ట్రాక్టర్లు విపరీతముగా రోడ్డుపై వెళ్లిన అధికారులు పట్టించుకోవడం లేదు ఇసుక ట్రాక్టర్లు నడుపుతున్న డ్రైవర్లకు లైసెన్సు లేకుండా ట్రాక్టర్లను నడుపుతున్నారని విపరీతముగా రోడ్డుపై వేగముగా నడుపుతున్న అధికారులు చూచి చూడనట్టుగా ఉన్నారు ట్రాక్టర్ ట్రాలీలకు నెంబర్ ప్లేట్ లేకుండా నడుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమంగా ఇసుక రవాణా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి

### - మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** నిర్మాణంలో ఉన్న మున్సిపాలిటీ నూతన భవనాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి జులై చివరి నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కాంట్రాక్టర్లు కోరారు. బుధవారం ఆమె వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక, కమిషనర్ లక్ష్మారెడ్డి తో కలిసి నిర్మాణంలో ఉన్న కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. కాంట్రాక్టర్ నాగిరెడ్డి తో మాట్లాడి త్వరలోనే పనులు పూర్తి చేసి కార్యాలయం ప్రారంభం చేయాలని,జూలై చివరికల్లా అందుబాటులో ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ గాయత్రి, మిషన్ భగీరథ ఏఈ వినోద్, కౌన్సిలర్ సతీష్ నాయకులు కోనేటి నరసింహులు, రా%శీ%మ్మోహన్ పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757